

చేనేతను విస్మరిస్తున్న ప్రభుత్వం

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరిస్తోందని మాజీ ఎమ్మెల్సీ సీతారాములు అన్నారు. - 10లో



కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవాలి

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని కాంగ్రెస్ నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ మహిళా కో–ఆర్డినేటర్లు కోరారు. - 10లో



బీసీలకు టికెట్లు ఇవ్వకుంటే..

బీసీలకు టికెట్లు ఇవ్వని పార్టీలు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. - 10లో

శ్రీకృష్ణ, గోపికల ఫొటోలకు 'సాక్షి' ఆహ్వానం



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా.. మీ చిన్నారులను కృష్ణుడి, గోపికల వేషధారణలో అందంగా ముస్తాబు చేసి ఆ ఫొటోలను 6వ తేదీన మాకు పంపండి. 7వ తేదీ సంచికలో మీ చిన్నారుల ఫొటోలను ప్రచురిస్తాం. మీ చిన్నారుల వయసు పది సంవత్సరాల లోపు ఉండాలి. గత సంవత్సరం ఫొటోలు పంపవద్దు. ఇప్పుడు అలంకరించి తీసిన ఫొటోలనే పంపాలి. మీ చిన్నారుల పేరు, గ్రామం, మండలం, పట్టణం తప్పని సరిగా పేర్కొనాలి.

ఫొటోలు పంపాల్సిన వాట్సప్ నెంబర్
94927 55387

• రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు అవార్డులు



హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి నుంచి అవార్డు అందుకుంటున్న రామన్నపేట గురుకుల పాఠశాల టీజీటీ ఎస్.జీవన్‌లత



దామెర శ్రీనివాసులు, జీహెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్ నూతనకల్



తగరం అరుణశ్రీ, జీహెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్ తిప్పర్తి



మారం పవిత్ర, స్కూల్‌అసిస్టెంట్, జెడ్పీహెచ్‌ఎస్ గడ్డిపల్లి, గరిడేపల్లి



ఆర్. నర్సింహారెడ్డి, స్కూల్‌అసిస్టెంట్, జేడీఎస్ మాధవనగర్, నల్లగొండ



సీహెచ్.వెంకటరామ నర్సమ్మ, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం, వెంపటి



కె.నాగయ్య, ఎస్‌జీటీ, ప్రాథమిక పాఠశాల గోరంట్ల, మద్దిరాల



బి.జయరాజ్, స్కూల్‌అసిస్టెంట్, జెడ్పీహెచ్‌ఎస్ చౌటుప్పల్



కె.హర్షవర్ధన్‌రెడ్డి, ఎస్‌జీటీ, తాళ్లసింగారం, చౌటుప్పల్



ప్రొఫెసర్ అలువాల రవి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ



ఎ.శ్రీనివాసులు, అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్జీ కాలేజీ, నల్లగొండ



డాక్టర్ ఎన్.దీపిక, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్జీ కాలేజీ, నల్లగొండ



సీహెచ్.సత్యనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆలేరు

న్యూస్‌రీల్

బదిలీలకు 4,410 దరఖాస్తులు

• ముగిసిన ఉపాధ్యాయ బదిలీల ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ

నల్లగొండ : ఉపాధ్యాయ బదిలీలకు 4,410 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ మంగళవారంతో ముగిసింది. ఉపాధ్యాయ బదిలీలకు కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో విద్యా శాఖ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఉపాధ్యాయుల నుంచి బదిలీల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించింది. ఈ నెల 3వ తేదీ నుంచి నేటి వరకు మూడు రోజుల్లో 318 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. అంతకుముందు జనవరిలో 4,092 మంది దరఖాస్తు చేసుకొని ఉన్నారు. మొత్తం కలిపి 4,410 దరఖాస్తులు వచ్చాయి.

కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరసన

ఎంజీయూ(నల్లగొండ రూరల్) : రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ మహాత్మాగాంధీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేపట్టిన నిరసన మంగళవారం రెండో రోజు కొనసాగింది. డిగ్రీ, జూనియర్ కళాశాల్లోని అధ్యాపకుల మాదిరిగా యూజీసీ నిబంధనల మేరకు తమను కూడా రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్, సత్తిరెడ్డి, మౌనిక, రాజేశ్వరి, పాండరయ్య ఉన్నారు.

డిండి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో



డిండి : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి దుందుబి వాగు ద్వారా డిండి ప్రాజెక్టులోకి వరద వస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 36 అడుగులు కాగా మంగళవారం సాయంత్రానికి 16 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. ప్రాజెక్టులోకి 700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోందని ఇరిగేషన్ ఏఈ ఫయాజ్ తెలిపారు.

ఆర్టీసీ లక్కీడ్రాలో ముగ్గురు ఎంపిక

నల్లగొండ రూరల్ : రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళా ప్రయాణికులకు బహుమతి ఇచ్చేందుకు నిర్వహించిన లక్కీడ్రాలో ముగ్గురు ఎంపికయ్యారు. మంగళవారం డీఆర్‌డీఓ కాళిందిని, ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీదేవి డ్రా తీశారు. ప్రథమ బహుమతికి సూర్యాపేటకు చెందిన సీహెచ్ లీల, ద్వితీయ బహుమతికి తుమ్మడం గ్రామానికి కు చెందిన శోభ, తృతీయ బహుమతికి హాలియాకు చెందిన శైలజ ఎంపికయ్యారు. వీరికి నగదు ప్రోత్సాహకం అందిచనున్నారు.

5.05 మిమీ వర్షపాతం

రామగిరి(నల్లగొండ): సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు జిల్లా వ్యాప్తంగా 5.05 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. అత్యధికంగా చింతపల్లి మండలంలో 14.8 మిమీ, కేతేపల్లి 14.5, నకిరేకల్ 13.7, గుండ్లపల్లి 13.6, దేవరకొండ 10.0, మర్రిగూడ 9.1, మిర్యాలగూడ 7.9, నార్కట్‌పల్లి 7.3, కొండమల్లేపల్లి 7.1, నాంపల్లి 6.9, మునుగోడు 6.6, చిట్యాల 6.1, నేరేడుగొమ్ము 6.0, చందంపేట 5.6, మాడ్గులపల్లి 5.3, పీఏపల్లి 5.1, గట్టుప్పల్ 4.5, నల్లగొండ 4.1, చండూరు 3.7, కనగల్ 3.1, వేములపల్లి 3.0, తిప్పర్తి 2.8, గుర్రంపోడ్ 2.7, అనుముల, నిడమనూరు 2.1, త్రిపురారం 1.9, అడవిదేవులపల్లి 1.8, కట్టంగూరు 1.2, పెద్దవూర 1.1, దామరచర్ల, తిరుమలగిరిసాగర్ మండలంలో 0.5 మిమీవర్షపాతం నమోదైంది.

టికెట్ పక్కానా..?

బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో గుబులు

- ఎమ్మెల్యేలు స్వయంగా బుజ్జగిస్తున్నా ఆగని అసంతృప్తులు
- తమ కార్యక్రమాలు కొనసాగిస్తున్న ఆశావహులు
- అభ్యర్థుల మార్పునకు అవకాశం ఉందంటూ ప్రచారాలు



సాక్షి ప్రతినిధి, నల్లగొండ: అధికార బీఆర్‌ఎస్ పార్టీలో అసంతృప్తులు చల్లారడం లేదు. ఎమ్మెల్యేలు స్వయంగా వెళ్లి బుజ్జగిస్తున్నా ససేమిరా అంటున్నారే తప్ప.. కలిసి రావడం లేదు. బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సిట్టింగులకు టికెట్ ఇస్తామని ప్రకటించిన నాటి నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతోంది. అభ్యర్థుల ప్రకటన తరువాత కూడా తమ అసంతృప్తిని బయట పెడుతూనే ఉన్నారు. అంతేకాదు బీఫాం ఇచ్చేనాటికి పరిస్థితుల్లో మార్పు రావొచ్చన్న ఆలోచనలతో తమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. దానికితోడు మార్పులకు అవకాశం ఉందంటూ ప్రచారం కూడా సాగుతోంది. దీంతో కొందరు సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో గుబులు నెలకొంది. అధిష్టానం పక్కాగా తమకే టికెట్ ఇస్తుందా? ఏదైనా మార్పులు చేస్తుందా అని లోలోపల అందోళన చెందుతున్నారు.

చల్లారని అసమ్మతి

ఎన్నికల షెడ్యూల్ రాకముందే సీఎం కేసీఆర్.. బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. అంతా వెళ్లి నియోజకవర్గాల్లో పనులు చేసుకోవాలని సూచించారు. అంతవరకు బాగానే ఉన్నా నియోజకవర్గాల్లో ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేస్తూ ఈసారైనా తమకు టికెట్ ఇవ్వకపోతారా? అని ఎదురుచూసిన వారికి సీఎం ప్రకటనతో మింగుడు పడని పరిస్థితి ఏర్పడింది. అయినా నోటిఫికేషన్ వచ్చి, నామినేషన్లకు బీఫాం ఇచ్చే వరకు ఏమైనా జరగొచ్చనే ఆలోచనలతో కొన్ని నియోజకవర్గాల్లో తమ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా, మరికొందరైతే అభ్యర్థులను మార్చకపోతే తాము సహకరించబోమంటూ తెగేసి చెబుతున్నారు. ఎమ్మెల్యేలే స్వయంగా అసంతృప్తి నేతల ఇళ్లకు వెళ్లి బుజ్జగిస్తున్నా వెనక్కి తగ్గడం లేదు. మరి కొన్నిచోట్ల ఆశావహులు బహిరంగంగానే పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

సర్వే గుబులు

ఇదే క్రమంలో సీఎం కేసీఆర్ ఉమ్మడి జిల్లాలోని నియోజకవర్గాల్లో సర్వే చేయిస్తున్నారని, దాని ఆధారంగానే భవిష్యత్‌లో బీఫాంను కూడా గెలిచే వారికే ఇస్తారన్న చర్చ సాగుతోంది. దీంతో అసంతృప్తులు ఉన్న నియోజకవర్గాల్లోని సిట్టింగుల్లో గుబులు మొదలైంది. ఏం జరుగబోతుందో అర్థంకాక ఆందోళన చెందుతున్నారు. చివరి క్షణంలో ఏమైనా మార్పులు చేస్తే తమ పరిస్థితి ఏంటన్న గందరగోళంలో పడ్డారు.

వివిధ నియోజకవర్గాల్లో పరిస్థితి ఇలా..

- నల్లగొండ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ మాజీ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్ ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు సిద్ధమని చెబుతున్నారు. తనకు అవకాశం ఇస్తారని ఆశించినా, బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేరునే కేసీఆర్ ఖరారు చేశారు.
- దేవరకొండ నియోజకవర్గంలోనూ అసంతృప్తి చల్లారలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేను స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నారు.
- నాగార్జునసాగర్‌లోనూ అంసతృప్తి అలాగే ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా.. టికెట్ ఆశిస్తున్న నేతలకు మద్దతుగా పార్టీ శ్రేణులు సమావేశాలను కొనసాగిస్తున్నారు.
- కోదాడలోనూ అదే పరిస్థితి నెలకొంది. అక్కడ బీఆర్‌ఎస్ నాయకుడు శశిధర్‌రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు ఇంటికి సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ వెళ్లినా కలిసేందుకు నిరాకరించారు.
- నకిరేకల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం తన ప్రయత్నాల్లో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతున్నా ఇంతవరకు ఆయన ఎలాంటి ప్రకటనా చేయలేదు. బీఆర్‌ఎస్ నేతలు ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేసినా ప్రయోజనం కనిపించడం లేదు.

నాణ్యతకు నిదర్శనం.. బీఐఎస్

• కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కర్ణన్

నల్లగొండ : వస్తువుల కొనుగోలు విషయంలో భారత ప్రామాణిక సంస్థ (బీఐఎస్) నాణ్యతకు నిదర్శనమని కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ పేర్కొన్నారు. మంగళవారం భారతీయ ప్రామాణిక సంస్థ ప్రతినిధులు సీనియర్ డైరెక్టర్ కెవి.రావు ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు నాణ్యత–భద్రత– విశ్వసనీయతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, తదితర శాఖలు ఒకే రకమైన నాణ్యత గల వస్తువులను దేశవ్యాప్తంగా వినియోగిస్తున్నందున మన జిల్లాలోనూ అవే ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ పైపులు, ఎరువులు, క్రిమిసంహారక మందుల విషయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చూడాలని అధికారులను కోరారు. ఆహార పదార్థాలు ఇతర ఉత్పత్తి రంగాల నుంచి టెండర్లు కోరే విషయంలో ప్రమాణాలు విధిగా పాటించే వస్తువుల సరఫరాపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దృష్టి సారించాలన్నారు. ఇక నుంచి జిల్లాలో కార్యాలయ అవసరాల కోసం భారతీయ ప్రామాణిక సంస్థ నిర్ధారించిన వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. సీనియర్ డైరెక్టర్ కెవి.రావు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వస్తువులైన కంప్యూటర్స్, ప్రింటర్స్, ఏసీలు, కూలర్స్, ఫ్యాన్స్‌ను ఐఎస్ఐ ప్రమాణాలు ఉన్న వాటిని కొనుగోలు చేయాలన్నారు. బంగారం విషయంలో హాల్ మార్కులు చూసి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భారత ప్రామాణికి సంస్థకు సంబంధించిన సమగ్ర వివరాలపై జాయింట్ డైరెక్టర్ రాకేష్ తన్నీర్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జె.శ్రీనివాస్, హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణాలను రెన్యువల్ చేయాలి

• అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

నల్లగొండ : రుణమాఫీ పొందిన రైతుల రుణాలను రెన్యువల్ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు రుణమాఫీ ప్రక్రియలో బ్యాంకర్లు, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏఈఓలు, ఏఓలు, బ్యాంకర్స్ కలిసి పనిచేయాలని ఈ ప్రక్రియ మొత్తము సెప్టెంబర్ చివరి నాటికి పూర్తి కావాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డీఏఓ శ్రవణ్‌కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, ఉద్యాన శాఖ అధికారిణి సంగీత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రంజిత్ కుటుంబాన్ని ఆదుకుంటాం

• బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్



రంజిత్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్

కట్టంగూర్ : బీఎస్పీ నాయకుడు కొప్పూరి రంజిత్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సూర్యాపేటలో వట్టి జానయ్య తల్లిని పరామర్శించేందుకు వెళ్తూ మార్గమధ్యంలోని కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బీఎస్పీ నాయకుడు రంజిత్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కాశ్మీర్ కాదని, తాము ఉగ్రవాదులం కాదన్నారు. వట్టి జానయ్య విషయంలో వాస్తవాలు మాట్లాడడానికి చర్చకు సిద్ధంగా ఉన్నానని ఎక్కడికి రమ్మంటే అక్కడి వచ్చి చర్చిస్తానని మంత్రి జగదీశ్‌రెడ్డికి సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎవరు అణిచివేతకు గురైనా బీఎస్పీ తరుపున తాను పోరాడుతానని చెప్పారు. పరామర్శకు వెళ్తుంటే పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. తాను పోలీసు వ్యవస్థలో పనిచేసినప్పుడు ఇలాంటి పరిస్థితి లేదన్నారు. గత నెల 25న హైదరాబాద్‌లో జరిగిన యాదవ యుద్ధభేరి సభకు జానయ్య వెళ్లి పాల్గొన్నారని, సూర్యాపేట నుంచి 150 వాహనాల్లో వెళ్తుంటే మంత్రి అడ్డుకున్నారని ఆరోపించారు. జానయ్య కొడుకు పెళ్లికి 50 వేల మంది వచ్చారని అందులో తనకు పిలుపు ఉందన్నారు. బీసీ బిడ్డకు వేల సంఖ్యలో జనం రావడాన్ని మంత్రి జీర్ణించుకోలేక కక్షగట్టి అక్రమ కేసులు పెట్టారని విమర్శించారు. 75 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అగ్రవర్ణ కులాలే పాలిస్తున్నాయని.. ఆత్మగౌరవం చంపుకొని పనిచేయాల్సిన అవసరం లేదని బహుజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తామని తెలిపారు. సమావేశంలో మేడి ప్రియదర్శిని ఉన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లు నెరవేర్చాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న శ్రవణ్‌కుమార్

నల్లగొండ టూటౌన్ : ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్ కోరారు. ఈనెల 7వ తేదీన టీఎన్‌జీఓస్ భవన్‌లో నిర్వహించనున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆత్మగౌరవ సభ పోస్టర్లను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగ, కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ఏజెన్సీలను తొలగించి ప్రభుత్వమే నేరుగా వేతనాలు ఇవ్వాలన్నారు. ఆత్మ గౌరవ సభకు జిల్లాలోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులంతా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగుల జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ గాదెపాక లింగయ్య, వై.శేఖర్‌రెడ్డి, పి.నాగయ్య, ఎం.శ్రీనివాస్, నాగరాజు, శివశరణ్, శంకర్ పాల్గొన్నారు.

పాఠశాలలను బలోపేతం చేయాలి

- జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి
- నల్లగొండలో గురుపూజోత్సవం



మాట్లాడుతున్న బండా నరేందర్‌రెడ్డి, పక్కన కలెక్టర్ కర్ణన్, ఎమ్మెల్యేలు కంచర్ల, నోముల, రవీంద్రకుమార్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యేలు, డీఈఓ

రామగిరి(నల్లగొండ) : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని చిన్న వెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. ఆ దిశగా స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ దీర్ఘ దృష్టిలో ఆలోచించి అన్ని వర్గాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్వగ్రామం మా ఊరికి 100 కిలో మీటర్ల దూరంలో ఉండేదని చెప్పారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలోకి వెళ్తే సంతోషించే తొలి వ్యక్తి టీచర్ అని గుర్తుచేశారు. విద్యార్థి భవిష్యత్‌కు బాటలు వేసే తొలి మైలురాయి ఉపాధ్యాయుడని చెప్పారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల కోసం పైరవీలు చేసే రోజులు రావాలని ఆకాంక్షించారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యతోనే సకలం సిద్ధిస్తుందని భావించి ఆ దిశగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నూతన సంస్కరణలు తెచ్చారని చెప్పారు. సాగర్ ఎమ్మెల్యే భగత్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన విద్యార్థులను తయారు చేయడంతో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందన్నారు. అంతకుముందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, డీఈఓ భిక్షపతి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు తీగల జాన్‌శాస్త్రి, కొమ్ము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో అవకతవకలు'

నల్లగొండ : ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక అంతా గందరగోళంగా మారిందని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ల వెంకటేశంలో మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలలు మూత పడ్డప్పటికీ ఆ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు అవార్డులు ఇచ్చారని, అదేవిధంగా కొందరు దరఖాస్తు చేసుకోకున్నా అవార్డులు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఎంపిక ప్రక్రియలో అన్ని మండలాలకు సమ ప్రాధాన్యం లేకుండా కొన్ని మండలాల నుంచి 10 నుంచి 15 మందిని ఎంపిక చేశారని.. కొన్ని మండలాల్లో అసలు ఎంపిక చేయలేదని పేర్కొన్నారు. మొదటి జాబితాలో 158 మందిని ప్రకటించి తర్వాత 78 కలిపి 234 మందితో జాబితా విడుదల చేశారని.. అందులోనూ లోపాలున్నాయని విమర్శించారు. అవార్డులు విద్యాభివృద్ధికి కృషిచేసే విధంగా ఉండాలి తప్ప మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయని దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

క్లుప్తంగా

మిషన్ భగీరథ కార్మికులతో చర్చలు విఫలం

భువనగిరిటౌన్: మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం, ఇతర సమస్యల పరిష్కారానికి భువనగిరిలోని స్థానిక సూపరింటెండింగ్ ఇంజనీర్ (డీఈ) సమక్షంలో మంగళవారం సీఐటీయూ, ఏఐటీయూసీ యూనియన్ నాయకులకు, మేఘా కంపెనీ యాజమాన్య ప్రతినిధులకు మధ్య జరిగిన చర్చలు విఫలమయ్యాయి. యాదాద్రి భువనగిరి, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో 1500 మందికి పైగా కార్మికులు మిషన్ భగీరథలో పనిచేస్తున్నారు. వారికి ప్రస్తుత వేతనం జీఓ 107 ప్రకారం రూ.10వేలలోపు మాత్రమే అమలు అవుతోంది. ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో అమలయ్యే 107 జీఓను అమలు చేయడం సరైంది కాదని, పెరిగిన ధరలకనుగుణంగా జీఓ 60 ప్రకారం కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని యూనియన్ నాయకులు, కార్మికులు కోరారు. కాగా.. యాజమాన్యాలు వేతనం పెంచడానికి, కనీస సేఫ్టీ మేజర్స్ ఇవ్వడానికి ముందుకు రాకపోవడంతో చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఇప్పటికే సమ్మె నోటీస్ ఇచ్చామని, ఈమేరకు 10వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు తెలిపారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన యువతి అదృశ్యమైంది. ఎస్ఐ ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన ఎర్రం మంజుల కుమార్తె ఎర్రం శివాని ఫిజియోథెరపిస్ట్‌గా పనిచేస్తుంది. ఈ నెల 4న కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన శివాని సాయంత్రం అయినా తిరిగి రాలేదు. ఆమె కోసం ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తల్లి మంజుల మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఉత్తమ గురువులకు అవార్డులు



పద్మ, జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ కాసనగోడు | భార్గవి, జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ అమనబోలు | ఎ. నీరజ, జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ తొండ్ల్యాయి | శ్రీనివాసులు, జీహెచ్ఎం, జెడ్పీహెచ్ఎస్ తోపుచర్ల



కట్టంగూర్ మండలం బొల్లెపల్లి జెడ్పీహెచ్ఎస్ జీహెచ్ఎం వెంకటేశంకు అవార్డు అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి, కలెక్టర్ కర్ణన్, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, రవీంద్రకుమార్



పి. సువర్ణ, ప్రిన్సిపాల్, టీఎస్ఎంఎస్ దేవరకొండ | ఎ. అపర్ణ, ప్రిన్సిపాల్, టీఎస్ఎంఎస్ గుర్రంపోడు | ఎ. నాగేశ్వర్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ హాలియా | ఈ. రవీంద్రచారి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పులిమామిడి



సైదా నాయక్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ హాలియా | టి. సత్యవతి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ తీదేడు | శ్రీనివాస్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ వింజమూర్ | శ్రీరాములు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నేరడ | ఎం. శీల, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ వెలిమినేడు | శ్రీనివాసులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ వనిపాకల | రవీందర్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దామరచర్ల | కె. శేఖర్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దామరచర్ల | బక్కయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్, దేవరకొండ | కె. రాధ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దేవరకొండ | అమీర్ అలి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్, దేవరకొండ | సలీహాబేగం, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దేవరకొండ



ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దేవరకొండ | ఉప్పల శివలీల, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ గట్టుప్పల | సైదులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ గట్టుప్పల | జయరాజ్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి | తిరుపతయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ చెరుకుపల్లి | యాదగిరిరెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పిట్టలగూడెం | శ్యామ్‌కుమార్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ తానేపల్లి | శ్రీనివాసులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పాల్వాయి | సైదయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ చెర్వుఅన్నారం | ఆంజనేయులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పామనగుండ్ల | వీరభద్రావు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ కాసనగోడు | జి. లక్ష్మయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ కొండమల్లేపల్లి



సహిద షమీమ్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ కొండమల్లేపల్లి | లింగయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ శివన్నగూడెం | కోటయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ బంగారుగడ్డ | జ్యోతి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ ఆలగడప | ఫసీయొద్దీన్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ మిర్యాలగూడ | శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ మిర్యాలగూడ | ఫహీం సుల్తానా, ఎస్ఏ, యూపీఎస్ ఈదులగూడ | మల్లికార్జున్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ మునుగోడు | రామ్మూర్తి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నకిరేకల్ | వెంకట్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ ఓగోడు | దావూది, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నల్లగొండ | వెంకటనర్సయ్య, ఎస్ఏ, జీహెచ్ఎస్, పానగల్



కృష్ణజ్యోతి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దోమలపల్లి | నాగిరెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నర్సింగ్‌భట్ల | మురహరి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ ఖాజీరామారం | అఫ్రోజ్‌బేగం, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నేరడ | ఆర్. గంగాధర్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ జి.వెల్లంల | తార్య, ఎస్ఏ మోడల్ స్కూల్ నాగార్జునసాగర్ | జస్సిక, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ చలకుర్తి | వినోద్‌కుమార్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ రావులపెంట | షర్ఫుద్దీన్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ హాలియా | మధు, ఎస్ఏ, యూపీఎస్ పోలేపల్లి | లలిత, ఎస్ఏ, కేజీబీవీ చందంపేట | నరేందర్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్, ఇడ్డంపల్లి

లక్ష్మీప్రభ, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, ఎంపీపీఎస్, చలకుర్తి





ఫైజర్ రహమన్, ఎస్ఏ, యూపీఎస్ గుమ్మడవల్లి | నర్సింహారావు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ కొండమల్లేపల్లి | ఎన్. పద్మావతి, ఎస్ఏ, యూపీఎస్ అనంతారం | కరుణాకర్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ రాజవరం | స్వర్ణలత, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ సల్కునూర్ | కె. యాదయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ చండూర్ | ఎలిజబెత్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ బంగారిగడ్డ | కె. మురళి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దేవరకొండ | భూపాల్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ కొప్పోల్ | నర్సింహారెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దేవరకొండ



విజయ్‌కుమార్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ గట్టుప్పల్ | అన్వర్‌పాషా, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పాల్వాయి | శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ చెర్వుఅన్నారం | నాగాయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పాములపహాడ్ | కె. శేషగిరి, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ తామెత్తూర్ | పి. సైదులు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ జల్కాచ్ మిర్యాలగూడ | యాదయ్య, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పలివెల | శౌరిలమ్మ, ఎస్ఏ, ఎల్ఎఫ్‌బీఎంహెచ్ఎస్ నల్లగొండ



జయమ్మ, ఎస్ఏ, జీహెచ్ఎస్ బొట్టుగూడ | శంకరయ్య, ఎస్ఏ, జీహెచ్ఎస్ బొట్టుగూడ | లింగారెడ్డి, ఎస్ఏ, జీహెచ్ఎస్ డైట్ నల్లగొండ | వెంకట్‌రెడ్డి, ఎస్ఏ, జీహెచ్ఎస్ జేబీఎస్ నల్లగొండ | సరిత, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నాంపల్లి | చంద్రకళ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నాంపల్లి | నారాయణ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నాంపల్లి | అనురాధ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ ఎల్లారెడ్డిగూడెం



సత్యనారాయణ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ యర్రబల్లి | శ్రీనివాస్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ వట్టిపట్ల | వెంకటేశ్వర్లు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ ఆకారం | రాములు, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ పెరిక కొండారం | శ్రీనివాస్, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ నేతాపురం | పరమేష్, ఎస్ఏ, యూపీఎస్ అల్వాల | హబీబ, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ మిర్యాలగూడ | సంగీత, ఎస్ఏ, జెడ్పీహెచ్ఎస్ దేవరకొండ



ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

- ఆస్పత్రికి తరలింపు.. విషమంగా ఆరోగ్య పరిస్థితి
- కారణాలు తెలియరాలేదన్న పోలీసులు

నల్లగొండ క్రైం: డిగ్రీ చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన నల్లగొండ పట్టణంలోని రాజీవ్ పార్కులో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి మండలంలోని నక్కలపల్లికి చెందిన దొంతరబోయిన శివాని, అదే మండలంలోని అమ్మనబోలు గ్రామానికి చెందిన అనుగూతల మనీష ఇంటర్మీడియట్ నుంచి స్నేహితులు.. వారు నల్లగొండ పట్టణంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. గత 20 రోజులుగా ఇంటి వద్దనే ఉన్న వీరిద్దరు కళాశాలకు వెళ్తామని కుటుంబ సభ్యులకు చెప్పి మంగళవారం ఉదయం బస్సులో నల్లగొండకు వచ్చారు. అనంతరం ఎన్జీ కళాశాల వెనుక ఉన్న రాజీవ్ పార్కులోకి ఇద్దరూ వెళ్లి గడ్డి మందు తాగి పార్కు గేట్ వద్దకు వచ్చి బిగ్గరగా ఏడవడం మొదలుపెట్టారు. దీంతో చుట్టుపక్కల ఇళ్లలోని వారు వారి వద్దకు వచ్చి ఏం జరిగిందని ఆరా తీశారు. వెంటనే పోలీసులు, 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు విద్యార్థినులను నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు.



శివాని



మనీష

ఇన్‌స్టాగ్రామ్‌లో బెదిరించారని

ఎందుకు ఆత్మహత్యాయత్నం చేశారని శివాని, మనీషను పోలీసులు ప్రశ్నించగా.. ఇన్‌స్టాగ్రామ్‌లో కొందరు తమను బెదిరించారని చెప్పారు. ఈ మేరకు వారిద్దరి ఫోన్లను పోలీసులు పరిశీలించగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఎవరూ వారిని వేధించలేదని నిర్ధారించారు. వారి ఫోన్ కాల్ డేటాను పరిశీలించగా.. ఇద్దరు విద్యార్థినుల మధ్యే ఎక్కువగా ఫోన్ సంభాషణ ఉన్నట్లు తెలిసింది. తమ పిల్లల ఆత్మహత్యకు గల కారణాలు తెలియదని.. పోలీసులే విచారించాలని శివాని తండ్రి సైదులు, మనీష తండ్రి మల్లయ్య నల్లగొండ టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గడ్డి మందును నార్కట్‌పల్లిలో కొనుగోలు చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. వారి బ్యాగులో నిద్రమాత్రలు లభించాయి. విద్యార్థినులిద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేమని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

ప్రభుత్వ ఉద్యోగం రాలేదని యువకుడి బలవన్మరణం



విక్రమ్ (ఫైల్)

పెన్‌పహాడ్: ప్రభుత్వ ఉద్యోగం రాలేదనే మనస్తాపంతో యువకుడు ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన పెన్‌పహాడ్ మండలంలోని పొట్లపహాడ్ గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పొట్లపహాడ్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు మేకపోతుల సైదమ్మ, సీతారాములు దంపతుల పెద్ద కుమారుడు మేకపోతుల విక్రమ్(30) బీటెక్ చదివి ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్నాడు. సోమవారం జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి సంబంధించిన పరీక్ష రాసి వచ్చాడు. ఎన్ని పరీక్షలు రాసినా ప్రభుత్వ ఉద్యోగం రాకపోవడంతో మనస్తాపానికి గురైన విక్రమ్ సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి అప్పటికే మృతిచెందాడు. 'నా చావుకు ఎవరూ కారణం కాదు' అని రాసిన సూసైడ్ నోట్ మృతుడి వద్ద లభించింది. కాగా విక్రమ్‌కు దామరచర్ల గ్రామానికి చెందిన యువతితో జూలైలో ఎంగేజ్‌మెంట్ కాగా నవంబర్‌లో పెళ్లి జరగాల్సి ఉంది. ఇంతలోనే అతడు ఆత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపారు.

తాళం వేసిన ఇళ్లలో చోరీ

నల్లగొండ క్రైం: నల్లగొండ పట్టణంలోని ముషంపల్లి రోడ్డులో గల సాయన్న టౌన్‌షిప్‌లో సోమవారం రాత్రి మేరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పవన్‌కుమార్ నివాసాల్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఎన్జీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసే మేరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఉదయం తన కుమార్తెను వరంగల్ ఎన్ఐటీలో చేర్పించడానికి ఇంటికి తాళం వేసి వెళ్లారు. రాత్రి దుండగులు శ్రీనివాస్‌రెడ్డి ఇంటి తాళం పగులగొట్టి లోపలికి చొరబడి 6 తులాల బంగారం, 60 తులాల వెండి, ఒక ల్యాప్‌టాప్, రూ.5వేల నగదు చోరీ చేశారు. అదేవిధంగా తాళం వేసి ఉన్న పవన్‌కుమార్ నివాసంలో చోరీకి యత్నించిన దొంగలకు ఎలాంటి సొత్తు లభించకపోవడంతో వెనుదిరిగారు. మంగళవారం ఉదయం ఇళ్లకు తిరిగొచ్చిన బాధితులు చోరీ జరిగినట్లు గుర్తించి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సత్యనారాయణ తెలిపారు.